

మంత్రి సీతక్కకు హోమియో మందును వేస్తున్న వైద్యుడు అశోక్

హోమియోపతితో మెరుగైన వైద్యం

ములుగు రూరల్, ఏప్రిల్ 10 : సూక్ష్మమైన హోమియోపతి గుళికలతో దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయవచ్చునని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రపంచ హోమియో దినోత్సవం సందర్భంగా హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మందులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యాధి మూలాన్ని గుర్తించేది హోమియోపతి వైద్యమని అన్నారు. కార్యక్రమంలో ములుగు హోమియోపతి వైద్యుడు గుర్రపు శ్రీధర్‌తో పాటు ఈశ్వర్‌కుమార్, సహజ, సంపత్‌కుమార్, బేతి సతీశ్, యాకూబి, రాజేందర్, సునీల్, భారతి, జ్యోతి తదితదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

మంగపేట/ఏటూరునాగారం : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతున్నదని మంత్రి సీతక్క అన్నారు. మంగపేట మండలం బోరు నర్సాపురం, ఏటూరునాగారంలోని శ్రీనివాసం కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఎక్కడ ఇల్లు కట్టించారో చెప్పాలన్నారు. గతంలో అల్లర్లు, ఘర్షణలు జరిగితే పాలకులు అణచివేసేవారని, కానీ పాలకులే వాటికి కారణమవుతున్నారని మణిపూర్, గుజరాత్ ఘటనల్ని ఉదహరించారు. బీజేపీకి దేశ శ్రేయస్సు కంటే సొంత ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. బీజేపీ పాలనలో దేశం తిరోగమనం బాట పట్టిందన్నారు. సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బలరాం నాయక్, కూచన రవళిరెడ్డి, డాక్టర్ పులి అనిల్, మైల జయరాంరెడ్డి, కర్రి నాగేంద్రబాబు, కన్నాయిగూడెం జడ్పీటీసీ నామ చందు, ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, వావిలాల ఎల్లయ్య, గుడ్ల దేవేందర్, అయూబ్, ఎర్రబెల్లి మనోజ్ పాల్గొన్నారు.

చెట్టుకు ఢీకొన్న బొలెరో వాహనం

ఇద్దరికి గాయాలు..
ఒకరి పరిస్థితి విషమం

తాడ్వాయి : ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన బొలెరో వాహనం

తాడ్వాయి, ఏప్రిల్ 10 : అతివేగంతో వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన ఘటన మండల కేంద్రంలోని మేడారం రోడ్డులో మంగళవారం సాయంత్రం జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం. ఒడిశా రాష్ట్రానికి చెందిన పందుల వ్యాపారి అశోక్, డ్రైవర్ దిను కలిసి రెండు రోజుల క్రితం రామగుండంకు వెళ్లి అక్కడ పందులను కొనుగోలు చేసి మంగళవారం బొలెరో వాహనంలో వాటిని ఒడిశాకు తరలిస్తున్నారు. మండల కేంద్రం సమీపంలోని సారలమ్మ గుడి మూల మలుపు వద్ద వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొనడంతో డ్రైవర్, వ్యాపారి క్యాబిన్‌లోనే ఇరుక్కోగా ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో కలిసి వారిని బయటకు తీసి వరంగల్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వ్యాపారి అశోక్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ప్రమాదంలో కొన్ని పందులు మృతిచెందగా, మరి కొన్ని అడవిలోకి పారిపోయినట్లు తెలిసింది.

లారీని తప్పించబోయి..

ఏటూరునాగారం : మండలంలోని చిన్న బోయినపల్లి సమీపంలో హనుమకొండ వైపు నుంచి ఏటూరునాగారం వస్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి కాల్వల్లోకి దూసుకు పోయింది. వివరాలిలా ఉన్నాయి. మణుగూరుకు చెందిన వాహనం పెద్దపల్లికి వెళ్లి వస్తుండగా చిన్నబోయినపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి అదుపుతప్పడంతో కాల్వలోకి వెళ్లగా డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డాడు. అయితే వాహనం ధ్వంసం కాకపోయినప్పటికీ డ్రైవర్ మరో వాహనంలో మణుగూరుకు వెళ్లినట్లు సమాచారం.

అక్రమంగా నీటిని వినియోగిస్తే కేసులు

- అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తా
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

మల్హర్ : అన్‌సాన్‌పల్లిలో ట్యాంక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 10 : ప్రజా ఆస్తులైన తాగునీటి పైపులైన్లను ధ్వంసం చేసినా, అక్రమంగా నీటిని వినియోగించినా పోలీస్ కేసులు నమోదు చేయాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్హర్ మండలంలోని లంబాడీతండా, అన్సాన్‌పల్లి, నాచారం, రుద్రారం, గ్రామాల్లో తాగునీటి సరఫరా ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం కలెక్టరేట్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిటికల్ గ్రామాలను గుర్తించి తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలన్నారు. చివరి పాయింట్ వరకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. ఎలాంటి నిధుల కొరత లేదని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే షోకాజ్ నోటీసుల జారీతో పాటు సస్పెండ్ చేస్తానని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

మల్హర్ : మండలంలోని లంబాడీతండా, అన్‌సాన్‌పల్లి, నాచారం, రుద్రారం గ్రామాల్లో వారం రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ భవేశ్ మిశ్రా హామీ ఇచ్చారు. బుధవారం ఆయన ఆయా గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి ఆర్ అవినాష్, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రేడ్ అధికారులతో కలిసి పర్యటించి తాగునీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల మూలంగా భూ గర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, తద్వారా తాగునీటి సమస్య ఏర్పడుతున్నదన్నారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో జియాలజిస్ట్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సర్వే చేయించి, నూతన బోర్లు ఏర్పాటు చేసి తాగునీటి సరఫరా చేపడతామన్నారు. నీటి సరఫరాకు కావాల్సిన సదుపాయాలను కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్యాంసుందర్, గ్రేడ్ డీఈ పరమేశ్వరి, హరిత తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మొక్కలు ఎండిపోతే చర్యలు తప్పవు

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు రూరల్, ఏప్రిల్ 10 : జిల్లాలోని అన్ని నర్సరీల్లో, ఎవెన్యూ ప్లాంటేషన్లలో పెంచుతున్న మొక్కలకు వేసవి దృష్ట్యా తగిన నీరందించాలని, అవి ఎండిపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్‌తో కలిసి ఏపీవోలు, ఈసీలతో సమీక్ష నిర్వహించారు. వానాకాలంలో మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.

ఎండ తీవ్రత కారణంగా నర్సరీల్లోని మొక్కలు చనిపోయే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని దినాలు కల్పించాలని, గతంలో జరిగిన పనులకు లేబర్, మెటీరియల్ చెల్లింపులు చేయాలన్నారు. జిల్లాలోని పల్లె ప్రకృతి వనాలు, బృహత్‌పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలు చనిపోతే సంబంధిత గ్రామాల అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో ఏపీడీ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొదెంను విమర్శించడం హాస్యాస్పదం

మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లె డెనార్జునరావు

వాజేడు, ఏప్రిల్,10 : భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యను కాంగ్రెస్ స్థానిక నాయకులు కొందరు విమర్శించడం హాస్యాస్పదమని పార్టీ మండల నాయకుడు పునెం రాంబాబు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తలు, విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పార్టీ మారాలని గత ప్రభుత్వ పెద్దలు ఎంత ఒత్తిడి తెచ్చినా కాంగ్రెస్ అభివృద్ధి కోసం పనిచేస్తూ కార్యకర్తలకు అండగా ఉన్న నిజాయితీగల గిరిజన నాయకుడిని విమర్శించడం సరికాదన్నారు. కావాలనే కొందరు అగ్రవర్ణ నేతలు తాము చేస్తున్న అసత్య ఆరోపణలపై ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య ఓటమి కోసం పనిచేసిన వారిపై అధిష్టానానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు డెనార్జునరావు మాట్లాడుతూ ఇన్నేండ్లపాటు ఒకే సమాజిక వర్గ అగ్రవర్ణ నేతలు మండల అధ్యక్షులుగా కొనసాగిన ప్పుడు ఎవరూ మాట్లాడలేదని, తొలిసారి బీసీ నాయకుడిని గుర్తించి అధ్యక్ష పదవి ఇస్తే పొదెంను విమర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు. పార్టీలోని అందరు నాయకులను కాలుపుకొనిపోయి కాంగ్రెస్ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. సమావేశంలో దాసరి మురహరి, పాయం రామదాసు, బోదెబోయిన సత్యారావు, చిచ్చాడి రాఘవులు, గౌరారపు సర్వేశ్వర్‌రావు, కాలేశ్వర్‌రావు, సర్వేశ్వర్‌రావు, తొంగలి సత్యనారాయణ, మల్లయ్య, బందం కృష్ణ, రాంబాబు, సుధీర్, అశోక్, రాజబాబు పాల్గొన్నారు.

విరాశం అందజేస్తున్న గండ్ర హరీశ్‌రెడ్డి

చర్చికి మున్సిపల్ వైస్ చైర్మన్ విరాళం

కృష్ణకాలనీ, ఏప్రిల్ 10 : భూపాలపల్లి పట్టణంలోని సీఆర్‌నగర్ గ్లోరియన్ మినిస్ట్రీ చర్చి అభివృద్ధికి భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి రూ. 5 వేల విరాళం అందజేశారు. బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై చర్చిని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 27వ వార్డు అధ్యక్షుడు కవ్వంపెల్లి శేఖర్, చర్చి ఫాస్టర్ జోషి, నాయకులు వాసాల శంకర్, పర్లపెల్లి కిరణ్‌కుమార్, పల్లి క్రాంతికుమార్, రవి, నాగవెల్లి సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి

మంగపేట, ఏప్రిల్ 10 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఎరువులు, పురుగు మందుల విక్రయాలు జరిపే వ్యాపారులు నిబంధనలు పాటించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి విజయచంద్ర అన్నారు. స్థానిక ఏవో చేరాలుతో కలిసి ఆయన బుధవారం మండలంలోని పలు గ్రామాల ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల అమ్మకాలకు సంబంధించిన బిల్లులు, నిల్వ రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించారు. అమ్మకాల్లో నిబంధనలు పాటించకపోతే చట్టరీత్యా చర్యలుంటాయని హెచ్చరించారు.


పూలే చిత్ర పటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన పూలే

ఏటూరునాగారం, ఏప్రిల్ 10 : సమాజంలోని కులపరమైన వివక్ష, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే చిన్న అన్నారు. డిగ్రీ కళాశాల సెమినార్ హాలులో బుధవారం పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్ర పటం వద్ద నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కులవ్యవస్థను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవీందర్, రమేశ్, విజయలక్ష్మి, ఘన్‌సింగ్, రమేశ్‌కుమార్, నవీన్, జ్యోతి, సురేశ్, మున్ని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

కాటారం, ఏప్రిల్ 10 : అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని కాటారం సీఐ నాగార్జునరావు హెచ్చరించారు. మండలంలోని గంగారం, విలాసాగర్ గ్రామ శివారులో గల మానేరు నది నుంచి ఇసుక రవాణా జరగకుండా జేసీబీతో కందకాలు తవ్వించారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతోపాటు వాహనాలు సీజ్ చేస్తామని సీఐ హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై అభినవ్ ఉన్నారు.

వడ్డీ వ్యాపారుల ఇళ్లల్లో సోదాలు

డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న పోలీసులు

మహదేవపూర్, ఏప్రిల్ 10 : మండలంలో అక్రమ, అధిక వడ్డీ వ్యాపారం చేస్తున్న వారి ఇళ్లు, దుకాణాల్లో సీఐ రాజేశ్వర్‌రావు, ఎస్సై ప్రసాద్ సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి లైసెన్స్ లేకుండా అధిక వడ్డీలకు డబ్బులు రుణంగా ఇచ్చి లబ్ధిపొందుతున్నారనే సమాచారంతో మండలంలోని సూరారం గ్రామానికి చెందిన నాగిళ్ల మనోజ్, మహదేవపూర్‌కు చెందిన వెన్నపురెడ్డి వెంకట్ రెడ్డి ఇళ్లల్లో, దుకాణాల్లో పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్లు

భూపాలపల్లి రూరల్/ములుగు రూరల్, ఏప్రిల్ 10 : హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, ధాన్యం కొనుగోళ్లు, మంచినీటి సరఫరా, వడదెబ్బపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్లతో సీఎస్ శాంతికుమారి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు భవేశ్ మిశ్రా, ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ములుగు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని రకాల వసతులు కల్పించామని కలెక్టర్ త్రిపాఠి తెలిపారు. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని, వడదెబ్బ నియంత్రణకు పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని అన్నారు. భూపాలపల్లి కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం అంచనాలు వారం రోజుల్లోగా తయారు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలకు వడదెబ్బ తగలకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులు, పైపులైన్లను మరమ్మతు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీ, భూపాలపల్లి అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, సీపీవో సామ్యూల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, జిల్లా వైద్యశాఖ అధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం అందిస్తున్న ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు

ఏటూరునాగారం, ఏప్రిల్ 10 : గిరిజన సంక్షేమ ప్రాథమిక, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంక్షేమ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి గోడం చందన్‌లు కోరారు. ఈ మేరకు సీఎం ప్రత్యేక కార్యదర్శిని సచివాలయంలో బుధవారం కలిసి సంఘం తరపున వినతిపత్రం అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖలో మండల విద్యాధికారి, డిప్యూటీ ఈవో, డీఈవో పోస్టులను మంజూరు చేయాలని, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, సీఆర్‌టీలను రెగ్యులర్ చేయాలని, పాఠశాల విద్యాశాఖ ద్వారా ఆశ్రమ పాఠశాలలు, పాఠశాలలకు గ్రాంట్ విడుదల చేయాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు వార్డెన్ బాధ్యతలను తొలగించాలని, ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, మెస్ బిల్లులు ఈ కుబేర్ నుంచి వెంటనే విడుదల చేయాలని విన్నవించారు. తమ యూనియన్‌కు గుర్తింపు కల్పించాలని, భద్రాచలం బీఈడీ కళాశాలలో ప్రిన్సిపాల్, లెక్చరర్ల పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని కోరారు. సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రటరీ సానుకూలంగా స్పందించినట్లు లింగాల శ్రీరాములు తెలిపారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారయ్య దొర, ప్రతినిధులు డీ సుధాకర్, ఈరులాల్, బీ సారయ్య, మేర్‌సింగ్ పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో రాస్తారోకో చేస్తున్న మహిళలు

తాగునీటి కోసం రాస్తారోకో

వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 10 : తాగునీరందించాలని కోరుతూ ములుగు జిల్లా వెంకటాపురం (నూ) మండలం ముకునూరుపాలెం గ్రామస్తులు బుధవారం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచినీటి పథకం మోటర్ మరమ్మతులకు గురై వారం రోజులైనా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. తాత్కాలి కంగా ట్యాంకర్లతో నీళ్లు తెచ్చినా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మోటర్ మరమ్మతు చేయాలని వారు కోరారు.

డిగ్రీ కాలేజీలో వర్క్‌షాపు

ములుగు రూరల్, ఏప్రిల్ 10 : ఈ నెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ సిద్ధాంతాలు, సమకాలీన సమాజంలో వాటి అవశ్యకత అనే అంశంపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్క్‌షాపు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లేశం అధ్యక్షత వహించగా రాజనీతి శాస్త్ర పూర్వ ఆచార్యుడు డాక్టర్ కట్టగాని రవీందర్ ప్రధాన వక్తగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశానికి అంబేద్కర్ అందించిన సేవలను విద్యార్థులకు వివరించారు. వర్క్‌షాపులో అధ్యాపకులు వెంకన్న, నాగమణి, మహేందర్, విజిత, ఉదయశ్రీ, యాకూబ్, శంకర్, శ్రీనివాస్, మౌలాన, రమేశ్, బోధనేతర సిబ్బంది ఐలయ్య, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లేతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

మొక్కలకు నీరు అందించాలి

ములుగురూరల్, ఏప్రిల్ 10 : పల్లె ప్రకృతి వనాలతో పాటు నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలకు నీరందించాలని అదనపు కలెక్టర్ శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంతో పాటు నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మండలంలో 5 నుంచి 10 ఎకరాల్లో బృహత్ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా మొక్కల సంరక్షణకు గ్రామ పంచాయతీలు చర్యలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఫెన్సింగ్ పకడ్బందీగా ఉండాలన్నారు. మొక్కలకు సమయానికి నీరందించాలని సిబ్బందికి సూచించారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమెవెంట జీపీ ఈవో రఘు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్ర బృందం

చిట్యాల, ఏప్రిల్ 10 : మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గోపగాని సురేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు రూ. 40 వేలు జమ చేసి బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు బుర్ర ధనుంజయ్, చింతకింది సతీశ్, శివ, రాకేశ్, భరత్, మధు, విష్ణు, కుమార్, ప్రశాంత్, కరుణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

తుకారామ్

ములుగు రూరల్, ఏప్రిల్ 10 : వ్యక్తి అదృశ్యమైన ఘటన ములుగు మండలం జీవంతరావుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగులో కిరాణం షాపు నడుపుతున్న జీవంతరావుపల్లికి చెందిన బానోత్ తుకారామ్ ఈనెల 9న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తెల్లవారే వరకు కూడా ఇంటికి రాకపోవడంతో అతడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తుకారామ్ ఆచూకీ తెలిసిన వారు 8712670081, 8712670081కు సమాచారమివ్వాలని వారు కోరారు.

ఎనిమిది మంది బైండోవర్

తహసీల్దార్ ఎదుట ఎనిమిది మందిని బైండోవర్ చేసిన పోలీసులు

గోవిందరావుపేట, ఏప్రిల్ 10 : ఎన్నికల కోడ్ నేపథ్యంలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి ఎనిమిది మందిని తహసీల్దార్ సృజన్‌కుమార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై ఎస్సై కమలాకర్ బుధవారం తెలిపారు. బైండోవర్ అయిన వారిలో మద్దుల వెంకటనారాయణ, గట్ల నాగేశ్వర్‌రావు, భూక్యా చక్రమ్మ, భూక్యా తారాచంద్, భూక్యా వెంకటరమణ, అజ్మీరా వాల్య, హట్కర్ సేవా, అజ్మీరా రవీందర్ ఉన్నారు.

మెడికల్ కాలేజీ వైద్యాధికారులకు ఇంటర్వ్యూలు

ములుగు,ఏప్రిల్ 10 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లాలో ఏర్పాటు కానున్న మెడికల్ కాలేజీలో విద్యార్థులకు వైద్య విద్యను బోధించేందుకు బుధవారం ట్యూటర్లతో పాటు సీనియర్ రెసిడెంట్ వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేసేందుకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీజ ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్ మాట్లాడుతూ 19 వైద్య విభాగాల్లో 22 సీనియర్ రెసిడెంట్ వైద్యాధికారులతో పాటు ఏడు ట్యూటర్ పోస్టులకు ఈ నెల 6న ఆన్‌లైన్‌లో నోటిఫికేషన్ జారీ చేయగా ఆరుగురు అర్హులైన వైద్యాధికారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. మిగిలిన పోస్టులకు త్వరలో ఇంటర్వ్యూలు నిర్వహించి భర్తీ చేస్తామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ములుగు సబ్ రిజిస్ట్రార్‌గా సృజన్‌కుమార్

విధుల్లో చేరిన సృజన్‌కుమార్

ములుగు రూరల్, ఏప్రిల్ 10 : ములుగు సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీపై వచ్చిన డీ సృజన్‌కుమార్ బుధవారం విధుల్లో చేరారు. గతంలో ఆయన ఖమ్మం సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలకు పారదర్శకంగా సేవలందిస్తామని ఆయన పేర్కొన్నారు.

మరమ్మత